నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలపై చర్యలు తీసుకొండి

-ఘట్‌కేసర్ డిసి వాణికి బిజెపి మున్సిపల్ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి ఫిర్యాదు

ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ అల్లూరి వాణీకి ఫిర్యాదు చేశారు. కొందరు భవన నిర్మాణ నియామవళిని ఉల్ల ఘించి ఇష్టాను సారంగా కట్టడాలు చేస్తుండటంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతుందని అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు చేపట్టి చట్టవిరుద్ధ నిర్మాణాలను అరిక ట్టాలని ఆయన కోరారు. ఘట్‌కేసర్ డివిజన్ పరిధిలోని ఘట్‌కేసర్ రెవెన్యూ సర్వేనంబర్లు 238, 240, 241 లలోరి బఫర్‌జోన్ ప్రాం తంలో అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు.

సర్వే నంబర్లు 181 నుంచి 192, 221 లలో వందల సంఖ్యలో నిబంధనలకు విరుద్ధంగా సెట్‌బ్యాక్ లేకుండా ప్రజలకు భద్రతారాహితంగా భవన నిర్మాణాలు చేవడుతున్నారని పేర్కొ న్నారు. సర్వేనంబర్లు 244, 245, 288లలోని దత్తాత్రేయనగర్, ఎదులాబాద్ మెయిన్‌రోడ్డులో అనుమతులకు మించి భవన నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు.

ఎదులాబాద్ డివిజన్ ఎదులాబాద్ రెవెన్యూ సర్వేనంబర్లు 1155 నుంచి 1164 వరకు ఉన్న భూముల్లో ఘణాపూర్ సమీపంలోని లక్ష్మినారా యణచెరువును కొందరు ఆక్రమిస్తూ వాల్టా చట్టానికి విరుద్ధంగా క్రికెట్ మైదానం ఏర్పాటు చేస్తున్నారని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని మహిపాల్‌రెడ్డి డీసీ వాణికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

రేఖ, మీనాక్షి

తల్లి, కూతుళ్ల అదృశ్యం

ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాత వార్త: భర్తతో గొడవపడి తన కుమార్తెను వెంటపెట్టుకొని ఓమహిళ వెళ్లిపోయిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ డివిజన్ శివారెడ్డిగూడలో రమేశ్ తన భార్య రేఖ, కుమార్తె మీనాక్షిలతో కలిసి నివాసం ఉంటున్నాడు. మిగతా 2లో

హలో కామ్రేడ్ చలో ఖమ్మం

ఇంటికో మనిషి ఊరికో బండి ఖమ్మం రండి

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి పిలుపు

షాబాద్, జనవరి 4, ప్రభతవార్త : ఈ నెల జనవరి 18న ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని, కార్మిక వర్గం కష్టజీవులు చలో ఖమ్మం కార్యక్రమానికి రావాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి పిలుపు ఇచ్చారు. ఆదివారం షాబాద్ మండల కేంద్రానికి చేరుకున్న సిపిఐ జీపు జాత వివిధ గ్రామాల్లో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం అధ్యక్షతన పర్యటన జరిగింది. జీపు జాత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి రామస్వామి హాజరై మాట్లాడుతూ.. భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఖమ్మం పట్టణంలో జనవరి 18న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో సిపిఐ ఏర్పడిన తర్వాత రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వామ్య, పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసి నిజం సర్కారులకూలదోసి ప్రజాస్వామ్య పరిపాలన కోసం అశువులు బాపిన వీరులు ఎందరో కమ్యూనిస్టులే అని తెలిపారు. బాంచను దొర, నీ కాళ్లు మొక్కుతా అని పిలిచే కాలము నుండి తలెత్తుకొని తిరిగే కాలం వైపు సమాజం నడిచింది అంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితమే అన్నారు. జాతీయ ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక వర్గ పోరాటాలకు ప్రజా పోరాటాలకు సిపిఐ పార్టీ నాయకత్వం వహించి నిర్వహించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రబులింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ షాబాద్ మండల పార్టీ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం మాజీ మండల పార్టీ కార్యదర్శి నక్క జంగయ్య ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మన్మరి వార్డు మెంబర్ వెంకటేష్ ఆనందం రుక్మయ్య సహాయ కార్యదర్శి నరసింహులు సహాయ కార్యదర్శి రాములు పాండు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి

ప్రమాదాల నివారణ మన చేతిల్లోనే ఉంది : ఎసిపి

శామీర్‌పేట, జనవరి 4, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాల నివారణ మన చేతిల్లోనే ఉందని, రోడ్డు భద్రత నియమాలు పాటించటం ద్వారా సురక్షితంగా ఇంటికి చేరగలుగుతారని మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి సూచించారు. ఆదివారం సాయంత్రం శామీర్‌పేట, తూంకుంట గ్రామాల్లో, అదే విధంగ రాత్రికి మూడు చింతలపల్లి మున్సిపాల్టీలోని జగ్గంగూడలో రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని వాహనదారులకు, యువకులకు అవగాహన కల్పించటానికి రోడ్డు భద్రతపై, గతంలో జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. దీనిలో పాల్గొన్న మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని స్పష్టం చేశారు. ద్విచక్రవాహనదారులు కచ్చితంగ హెల్మెట్స్ ధరించాలని, కారులు నడుపుతున్న వారు సీట్ బెల్ట్‌ను పెట్టుకోవాలని ఆయన సూచించారు. వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్లు మాట్లాడవద్దని దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అన్నారు. రోడ్డు నియమాలు పాటిస్తే ప్రమాదాలు అంటూ జరగవని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అల్వాల్ ట్రాఫిక్ సిఐ శంకరయ్య, ట్రాఫిక్ ఎస్ఐలు కిషోర్, రాజశేఖర్, నవీన్‌రెడ్డి, సిబ్బంది, జగ్గంగూడలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఇరి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల, జనవరి 4, ప్రభాతవార్త: శంకర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయానికి అవినీతి చెద పట్టు కుంది. సిబ్బందికి పైసలిస్తే తప్ప ఏ పనీ చేయ డం లేదని స్థానికులు మండిపడు తున్నారు. ప్రతి పనికి ఓ రేటు నిర్దేశించారని చెబుతు న్నారు. సాధారణ ధృవీకరణ పత్రాల నుంచి భూముల సర్వే వరకు చెయ్యి తడవనిదే పని కావడం లేదని పలువురు వాపోతున్నారు. ఇక ముఖ్యమైన ఫైళ్లు నెలల తరబడి పేరుకు పోతున్నాయి. బడాబాబుల నుంచి సిఫార్సులు రాగానే వారికి సంబంధించిన వారి పనులు వేగంగా పూర్తి చేసి పంపించి వేస్తున్నారని, అదే సామాన్యుల పనుల విషయానికొచ్చేసరికి ఏదో ఒక కొర్రీ పెడుతున్నారని బాధితులు చెబుతు న్నారు. తహసీల్దార్ కార్యాలయంలో జరుగు తున్న అవినీతికి వ్యతిరేకంగా ఇటీవల బాధి తులు ధర్నా కూడా చేపట్టారు. ల్యాండ్ పుల్లిం గ్‌లో తాము కోల్పోయిన మొకిల మొకిలతాండ భూములకు సంబంధించిన ప్లాట్ల కేటాయిం పులో రెవెన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపిస్తు మోకిల తాండ, పొన్నగుట్ట తాండ వాసులు శంకర్ పల్లి తహసీల్దారు కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. మోకిలా గ్రామం సర్వేనెంబర్ 96లో తమకు వారసత్వంగా 5 ఎకరాల 02 గుంటల భూములకు గాను ఎకరానికి 750 గజాల స్థలాన్ని మొదటి ఫేజ్ ల్యాండ్ పుల్లింగ్‌లో ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని వాపోయారు. మూడు సంవత్సరాలుగా తహసీల్దార్ కార్యాలయం మట్టూ తిరుగుతున్నా పట్టించుకున్న నాధుడు లేడని ధర్నాలో వాపోయారు. ఒకరికి రావాల్సిన ప్లాట్‌లను మరొకరికి కేటాయించి, అసలు లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రాథమిక విచారణ ప్రకారం ఈ భూమిని కేటాయించమని ఆదేశించామని, తర్వాత ఎవరు అసలు లబ్ధిదారులో గుర్తించి వారికి కేటాయిస్తామని ఎమ్మార్వో సురేందర్ చెబుతున్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో కీలక సిబ్బంది కొందరు బయట దళారులతో మాట్లాడుకుని వారి ద్వారా పనులు పూర్తి చేసి తమకు రావాల్సింది తీసుకుంటున్నారే విమర్శలు ఉన్నాయి. ఇక రియల్ ఎస్టేట్ పనులైతే రెవెన్యూ విభాగంలో కీలకమైన వ్యక్తులు దళారులతో మొత్తం కథ నడిపించేస్తున్నారు. మండల మున్సిపల్ లోని మోకిలా, సింగపురంలో రియల్ ఎస్టేట్ సంస్థలు నిర్మిస్తున్న వెంచర్, విల్లాలు బఫర్ జోన్‌లోని నాలాకు ఆనుకుని ఉన్నా నాలా కన్వెన్షన్ ఎలా అయింది.. అనుమతులు ఇలా ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. ఇటువంటి వాటికి అనుమతులు ఎలా ఇస్తున్నారు..? మరి సామాన్యులమైన తమ పనులు ఎందుకు చేయడం లేదని నిలదీస్తున్నారు. ఇక శంకర్‌పల్లి తహసీల్దార్ ఆఫీస్ పరిధిలో జీవో 111 నిబంధనలు అతిక్రమించి భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని విమర్శలు, ఆరోపణలు వచ్చాయి. తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న కీలక ఉద్యోగి ఒకరు ఆయా పనులకు ఓ రేటు పెట్టి బేరాలు ఆడుతూ పైసలు మిగతా 2లో

మోకిల రెవెన్యు శాఖలో సర్వే నం: 96 లాండ్ పుల్లింగ్‌లో
అధికారుల చేతివాటం ?
మాకు రావాల్సిన ప్లాట్ల స్థానంలో ఇతరులకు ప్లాట్లు కేటాయించిన
RI & MRO
అక్రమాలకు పాల్పడుతున్న అధికారులకు వెంటనే సస్పెండ్ చేయాలి
అధికారులు వీరి పై కఠిన చర్యలు తీసుకోవాలి

సిబ్బంది అవినీతి వ్యవహారాలపై కార్యాలయం వద్ద బాధితులు ఏర్పాటు చేసిన ఫెక్సీ

రైతులతో మాట్లాడుతున్న ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సిఎం దృష్టికి గ్రీన్‌ఫీల్డు రోడ్డు భూనిర్వాసితుల డిమాండ్లు

ఆమనగల్లు, జనవరి 4, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రీన్‌ఫీల్డు రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు ఆదివారం నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి, కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారా యణరెడ్డిని కలుసుకున్నారు.ఆమనగల్లు మండ లం కోనాపూర్, ఆకుతోటపల్లి కడ్తాల మండలం ముద్విన్, ఎక్వాయిపల్లి, మర్రిపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఎంపి మల్లురవి నివాసంలో వారిని కలుసుకుని గ్రీన్‌ఫీల్డు రోడ్డు నిర్మాణంతో కోల్పోతున్న భూములు, తలెత్తే నష్టం గురించి వివరించారు. గ్రీన్‌ఫీల్డు రోడ్డు నిర్మాణంలో రైతుల నుండి ఎదురవుతున్న సమస్య, పలు అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఈసం దర్భంగా రైతులు తమ ప్రధాన డిమాండ్లను ఎంపి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈమేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డు రోడ్డు నిర్మాణంతో రైతులకు జరుగుతున్న నష్టం గురించి శనివారం రాత్రి సిఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుసుకుని ఆయన దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులు చేస్తున్న డిమాండ్లను వివరించామని దానిపై సుధీర్ఘంగా చర్చించామని ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు. రైతులు అధైర్య పడకూడదని ఇదే విషయంపై మరొక్కసారి ముఖ్యమంత్రిని కలుసుకుని రైతుల డిమాండ్లను ఆయన దృష్టికి తీసుకుపోతానని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవికాంత్‌గౌడ్, ఎక్వాయిపల్లి సర్పంచు పాలకూర్ల కరుణా కర్‌గౌడ్, మర్రిపల్లి సర్పంచు ఈర్లపల్లి రవి, కాంగ్రేస్ నాయకులు గుర్రం కేశవులు, మదుసూధన్‌రెడ్డి, రచ్చ శ్రీరాములు, సుమన్, హరీష్, మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుధా కర్‌రెడ్డి, నరేష్, రైతులు తదితరులు ఉన్నారు.

నాగారంలో రక్త పిశాచాలు

మూగ జీవాల నుంచి 130 బ్యాగుల రక్త సేకరణ
కాచిగూడలోని ఓ ఎగుమతి సంస్థకు తరలింపు

జీవాల నుంచి రక్త సేకరణకు కేంద్రస్థానం ఇదే..

కీసర, జనవరి 4, ప్రభాతవార్త : మూగ జీవాల నుంచి రక్తం సేకరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన సంఘటన ఆదివారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కీసర సిఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం జిహెచ్ఎంసి పరిధిలోని నాగారం సత్యనారాయణ కాలనీలోని సోను చికెన్ అండ్ మటన్ షాపుపై ఆదివారం తెల్లవారుఝామున దాడి నిర్వహించామని తెలిపారు. షాపు యజమాని సుందర్ సోను, అతని ఉద్యోగి అఖిల్ అనే ఇద్దరు వ్యక్తులు గొర్రెలు, మెకల నుండి రక్తాన్ని సేకరిస్తూ ఆ రక్తాన్ని సుమారు 130 బ్యాగులలో నిల్వ ఉంచినట్లు గుర్తించామన్నారు. ఇలా సేకరించిన రక్తాన్ని కాచిగూడలోని సిఎస్‌కే ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ సంస్థకు విక్రయించి ల్యాబోరేటరీలో ఉపయోగపడే షీప్ బ్లడ్ ఆగర్ ప్లేట్స్ తయారీకి వినియోగిస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. నకిలీ వెటర్నరీ డాక్టర్ సంజయ్‌తో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం జీహెచ్ఎంసీ అధికారులకు, వెటర్నరీ డిపార్ట్‌మెంట్‌కి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓటర్ల జాబితాపైనే అందరి దృష్టి

అధిష్టానాల నుంచి పార్టీ నాయకులకు ఆదేశాలు
10న ఓటర్ల తుది జాబితా
నేడు నేతలతో కీలక సమావేశం
బోగస్ ఓట్లపై అభ్యంతరాల వెల్లడికి సమాయత్తం
వార్డుల వారీ రిజర్వేషన్లపై సర్వత్రా ఉత్కంఠ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 4, ప్రభాతవార్త : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఉన్న శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ మున్సిపాల్టీలో, మూడుచింతలపల్లి (మండలం) మున్సిపాల్టీలో, మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట్ మున్సిపాల్టీల్లో రాజకీయ వేడి పుంజుకుంటుంది. త్వరలో ఎన్నికలు నిర్వహించటానికి అధికార యంత్రాంగం కసరత్తులు చేపట్టటంతో వివిధ రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కూడ మున్సిపల్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. ముందుగా ఓటర్ల జాబితాపై దృష్టి సారించాలని, వార్డుల వారీగ ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని పార్టీ అధిష్టానాల నుంచి పార్టీ నాయకులకు ఆదేశాలు అందటంతో అంతా వార్డుల వారీగ ఓటరు జాబితాలపై పార్టీల నాయకులు కసరత్తులు చేస్తున్నారు. ఇక త్వరలోనే వార్డుల వారీగ రిజర్వేషన్లు వెలువడనున్నందున ఆయా రాజకీయ పార్టీలు కూడ ఏ రిజర్వేషన్ వస్తే ఎవరిని బరిలో ఉంచాలన్న దానిపై పార్టీ నాయకత్వాలు దృష్టి సారించాయి. ఓటర్ల జాబితాలపై ఈ నెల 5న జరుగనున్న అన్ని పార్టీల నాయకులతో అధికారులు నిర్వహించే సమావేశంలో బోగస్ ఓట్లు ఏమైనా ఉంటే అభ్యంతరాలు తెలిపే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు. పార్టీల నాయకులు ముందుగా ఓటరు జాబితాలపై దృష్టి సారిస్తే ఎన్నికలకు వెళ్లటానికి సులభం అవుతుందని భావిస్తున్నారు. ఏది ఏమైనా రిజర్వేషన్లు ఏది వచ్చినా ఆయా వర్గానికి చెందిన నాయకులను మున్సిపల్ పోరుకు సిద్ధం చేస్తూ సమాయత్తం చేస్తున్నారు. అయితే మున్సిపల్ ఎన్నికలు త్వరలోనే జరుగుతాయని, ప్రజల్లో ఉండే నాయకులనే ప్రజలు మున్సిపల్‌లో గెలిపించే అవకాశాలు ఉంటాయని భావిస్తు నాయకులు అందుబాటులో ఉంటూ సిద్ధం అవుతున్నారు. ఇక ఏ వార్డు ఏ రిజర్వేషన్ వస్తుందోనన్న టెన్షన్‌లో పార్టీల నాయకులు ఉన్నారు. జిల్లాలో ఇక కేవలం మూడు మున్సిపాల్టీలు మాత్రమే ఉండటం, మిగతా అన్ని మండలాలు, మున్సిపాల్టీలు అన్ని కూడ గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం కావటం వాటికి ప్రత్యేకంగ జిహెచ్ఎంసి ఎన్నికలతో జరుగనున్నందున అన్ని రాజకీయ పార్టీల అందరి దృష్టి జిల్లాలోని ఈ మూడు మున్సిపాల్టీలపైనే పడిందని చెప్పవచ్చు. కేవలం మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట్ మున్సిపాల్టీ, శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ మున్సిపాల్టీ, మూడుచింతలపల్లి (మండలం) మున్సిపాల్టీలకు ఎన్నికలు జరుగనున్నందున రాజకీయ పార్టీల నాయకులు అందరిని మున్సిపల్ పోరుకు సిద్ధం చేస్తున్నారు. ముందుగా వార్డులకు ఎన్నికలు నిర్వహించి ఆ తరువాత ఎన్నికల తరువాత మున్సిపల్ చైర్మన్ల ఎన్నికలు జరుగనున్నందున ఇక వార్డులలో పోటీకి దింపే ఆలోచనలతో, వ్యూహాలతో పార్టీల నాయకత్వం కసరత్తులు చేపట్టింది. ఆ మూడు మున్సిపాల్టీల్లో

రాజకీయ వేడి ఆరంభమైంది. ఇక పోటీ చేయాలనుకున్న వారు రిజర్వేషన్ల ఖరారు కోసం ఎదురు చూస్తున్నారు. గ్రామీణ వాతావరణంగ ఉన్న ఆయా మున్సిపాల్టీలు ఏర్పడటం, ఆయా మున్సిపల్ పరిధిలోని గ్రామాలు అన్ని కూడ రాజకీయ వాతావరణం కనిపిస్తుంది. ఇక మున్సిపల్ వార్డులపైనే అందరి దృష్టి పడింది.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఉన్న అలియాబాద్, మూడు చింతలపల్లి, ఎల్లంపేట్ మూడు మున్సిపాల్టీలు ఉన్నాయి. త్వర లోనే రాష్ట్ర వ్యాప్తంగ మున్సిపల్ ఎన్నికల నిర్వాహణకు ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాలను డ్రాఫ్ట్ చేయగా, ఇక తుది జాబితాను ఈ నెల 10వ తేదీన ప్రకటించనున్నందున, ఇక త్వరలోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ రావచ్చని స్పష్టం అవుతోంది. అలియాబాద్ మున్సిపాల్టీలో 20 వార్డులు, మూడుచింతలపల్లి మున్సిపాల్టీలో 24వార్డులు, ఎల్లంపేట్ మున్సిపాల్టీలో 24వార్డులు ఉండి ఇప్పటికే మున్సిపల్ వార్డుల వారీగ ఓటర్ల డ్రాఫ్ట్ జాబితా సిద్ధం చేసి ప్రకటించారు.



సిఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

సిఎం సహాయనిధితో పేదలకు మేలు: వజ్రేశ్

ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త: ముఖ్య మంత్రి సహాయనిధి పథకం ద్వారా పేదలకు వైద్య ఖర్చులు అందుతాయని మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన సూర్య దేవ్ మోరేకి ఆదివారం సీఎం సహాయనిధి రూ.55వేల చెక్కును ఆయన అందజేశారు. ఘట్‌కేసర్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడుప్పల్‌లోని వజ్రేశ్‌యాదవ్ నివాసానికి వచ్చి శాలువాతో సన్మానించారు. సూర్యదేవ్ మోరే అనారోగ్యంతో ప్రైవేటు ఆసు పత్రిలో చికిత్స చేయించుకోగా వైద్యఖర్చులు అధికం కావడంతో సీఎం సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకున్నాడు. ఈమేరకు సీఎం ఆర్ ఎఫ్ నుంచి రూ.55 వేలు మంజూరు కావ డంతో వజ్రేశ్‌యాదవ్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచు లు అబ్బుసాని యాదగిరియాదవ్, మెడబోయిన వెంకటేశ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కుతాడి రవీందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవ పట్నం అంజనేయులు, కార్యదర్శి శశిధరణ్, నాయకులు సోమసాని వెంకటేశ్, గోరంటి రవీందర్, సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంగ్రెస్ కమిటీని ప్రకటిస్తున్న వజ్రేశ్‌యాదవ్

వెంకటేశ్‌కు మున్సిపల్ కాంగ్రెస్ సారధ్యం

మూడుచింతలపల్లి నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన డిసిసి

శామీర్‌పేట, జనవరి 4, ప్రభాతవార్త : మూడు చింతలపల్లి మున్సిపాల్టీ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గంను మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ ప్రకటించారు. ఆదివారం మూడుచింతపల్లి మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ నూతన మిగతా 2లో

శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల రైతులు, అధికారులు రాష్ట్రపతి నిలయంలో జరిగిన ఉద్యాన ఉత్సవ్‌లో పాల్గొన్న దృశ్యం

రాష్ట్రపతి నిలయంలో ఉద్యాన్ ఉత్సవ్

పాల్గొన్న శామీర్‌పేట, మూడుచింతలపల్లి రైతులు
కూరగాయలు, పూల సాగుపై అవగాహన

శామీర్‌పేట, జనవరి 4, ప్రభాతవార్త : శామీర్‌పేట, మూడు చింతలపల్లి మండలాలకు చెందిన రైతులు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు చెందిన పలువురు రైతులు మండలాల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రాష్ట్రపతి నిలయానికి వెళ్లి ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఉద్యాన కూరగాయ పంటలు, పూల పంటల సాగుపై అవగాహన పొందటానికి రైతులు పాల్గొనటం జరిగింది. ఉద్యానవన శాఖ వారు స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సేంద్రీయ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించటం జరిగిందని, వ్యవసాయ, కూరగాయ పంటల సాగుకు సంబంధించి శాస్త్రవేత్తలు కూడ రైతులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వటం జరిగిందని శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్, మూడుచింతలపల్లి మండల వ్యవసాయ అధికారి రవికుమార్‌లు తెలిపారు. వ్యవసాయానికి, కూరగాయ పంటలు, పూల సాగుకు సంబంధించిన యంత్రాల వాడకంపై కూడ రైతులకు వారు అవగాహన కల్పించారు. ఎరువులు, మందుల వాడ కంపై రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ రెండు మండలాలతో పాటు మిగతా మండలాల నుంచి కూడ రైతులు అంత సుమారు 200మంది వరకు ఉద్యాన ఉత్సవ్‌లో పాల్గొనటం జరిగిందన్నారు. వ్యవసాయ, కూరగాయ పంటలు, పూల సాగుకు సంబంధించి ఈ ఉద్యాన ఉత్సవ్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్ రైతులకు దోహదపడుతుందని, రైతులు ఆధుక వ్యవసాయ పద్ధతులతో పంటలు సాగు చేయటానికి మిగతా 2లో

డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలకు రాష్ట్రమంత్రి వాకటి శ్రీహరిని కలిసి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర విజువల్లీ ఛాలెంజ్డ్ కమిటీ నాయకుల దృశ్యం

ఈ నెల 11న డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు

..రాష్ట్రమంత్రి వాకటి శ్రీహరికి ఆహ్వానం..రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి

శామీర్‌పేట, జనవరి 4, ప్రభాతవార్త:

ఈ నెల 11వ తేదీన డాక్టర్ లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి నిర్వహిస్తున్నట్లు, దీనికి రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి వాకటి శ్రీహరిని ఆహ్వానించినట్లు తెలంగాణ రాష్ట్ర విజువల్లీ ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బూస మురళి తెలిపారు. ఆదివారం నగరంలోని ఆయన నివాసంకు ఆ కమిటీ సభ్యులు గుర్రం మహేశ్,పర్మిబాబ్జీతో కలిసి వెళ్లి జయంతి వేడుకలకు ఆహ్వానించినట్లు, మంత్రి సానుకూలంగ స్పందించారని ఆయన అన్నారు. ఈ నెల 11న సికింద్రాబాద్‌లోని హరిహరకళాభవన్‌లో డాక్టర్ లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించటం జరుగుతుందన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ..

శంకర్‌పల్లి, జనవరి 4, ప్రభాతవార్త : తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది పోలీసుల కథను ప్రకారం వివరాల్లోకి వెళితే ఆదివారం పట్టణంలోని నారాయణ స్కూల్ వద్ద నివాసం ఉన్నటువంటి రవి తన కుటుంబంతో కలిసి ఈ నెల 02న సాయంత్రం సమయంలో ఇంటికి తాళం వేసి, గొల్లగూడ లోని తన బంధువులు ఇంటికీ వెళ్లారు. ఇంటికి వచ్చి చూడగా ఇంట్లోని బీరువాలో ఉన్న 1.2 తులాల బంగారం 5 తులాల వెండి పట్టీలు, రూ.20వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు భరించి వెళ్లినట్లు గుర్తించారని వివరించారు. బాధితుడు ఫిర్యాదు మీరు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరనున్న చేవెళ్ల మాజీ జడ్పిటిసి మంగళి బాల్‌రాజ్

-సిఎం సమక్షంలో చేరికకు రంగం సిద్ధం

-బిఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన బాల్‌రాజ్

చేవెళ్ల, జనవరి 4, ప్రభాతవార్త:

మంగళి బాల్‌రాజ్.చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి

చేవెళ్ల మాజీ జడ్పిటిసి మంగళి బాల్‌రాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.సిఎం రెవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసు కున్నారు.బిఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు మాజీ జడ్పిసిటి బాల్‌రాజ్ ఆదివారం ప్రకటించారు. పెద్ద ఎత్తున అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో చేరుతున్నారు.చేవెళ్ల అభివృద్ధికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య విశేషంగా పాటుపడుతున్నారని, ఇటివల కాలంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలో కోట్ల రూపాలయలతో సిసి రోడ్లను మంజూరు చేసి వెపిస్తున్నారన్నారు.చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేస్తున్న అభివృద్ధిని చేసి ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేస్తామన్నారు.చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ బిసిలకు కేటాయించిన, జనరల్‌కు కెటాయిచిన పోటి చేస్తానన్నారు. మున్సిపల్ చైర్మన్ పదవి బిసిలకు రిజర్వు ఐతున్నందుకే మాజీ జడ్‌పిటిసి మంగళి బాల్‌రాజ్ బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.

తల్లి, కూతుళ్ల అదృశ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇంట్లో భార్యాభర్తలకు మాటామాటా పెరిగి గొడవ జరుగడంతో భార్య రేఖ తన కుమార్తె మీనాక్షిని తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయింది. రమేశ్ భార్య, కుమార్తె కోసం అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన రేఖ ఎత్తు 5 అడుగుల 6 అంగుళాలు ఉంటుందని, చిన్నారి మీనాక్షి 3 అడుగుల 1 అంగుళం ఉంటా రని, ఇద్దరు కూడా తెలుపు వర్ణంలో ఉంటారని, గులాబి రంగు స్వెట్టర్స్ ధరించి ఉన్నారని తెలిపారు. ఈమేరకు మహిళ, బాలికల మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభా కర్‌రెడ్డి తెలిపారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

విజేతలకు కప్‌ను అందజేసిన సిఐ సత్యనారాయణ

మేడ్చల్, జనవరి 4, ప్రభాతవార్త : ఎల్లంపేట మున్సిపాలిటీలోని శ్రీరంగవరం గ్రామంలో బిసిసిఎస్ చైర్మన్ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరంగవరం ప్రీమియర్ లీగ్ సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో రైజింగ్ బుల్స్ టీం విజేతగా గెలుపొందగా వరం వారియర్స్ టీం రన్నర్‌గా నిలిచింది. విజేతలకు మేడ్చల్ సిఐ సత్యనారాయణ కప్‌ను అందజేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి జీవితంలో పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా స్నేహపూర్వకంగా మెలుగాలని, ఐక్యమత్యంతో సమాజ సేవలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పోచయ్య ముదిరాజ్, సురేందర్, మాజీ వార్డు సభ్యుడు కృష్ణ, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, భూపాల్, నాయకులు నర్సింహా, నరేష్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, రమేష్, భానుచందర్, శ్రీనివాస్, తరుణ్ తేజ, ప్రవీణ్, సాయిబాబ, కుమార్, సత్యనారాయణ, జగన్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లిలో ప్రారంభమైన క్రీడాపోటీలు

శామీర్‌పేట, జనవరి 4, ప్రభాతవార్త:

తుర్కపల్లి గ్రామంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో లక్కీ బాయ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు ప్రారంభమైనాయి. ఆదివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో స్వర్గీయ ఉప్పల మహేందర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సోదరుడు ఉప్పల చంద్రారెడ్డి బిబిసి టిపిఎల్ సీజన్-2 ను ప్రారంభించారు. దీనిలో మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు యూసుఫ్‌బాబ, రాజన్నగారి రమణారెడ్డిలు పాల్గొనటం జరిగింది. వారితో పాటు గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, తుర్కపల్లి స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు, పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లిలో క్రీడాపోటీలు బిబిసి టిపిఎల్‌ను ఉప్పల చంద్రారెడ్డి ప్రారంభించగ, దీనిలో మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు యూసుఫ్‌బాబ,పలువురు పాల్గొన్న దృశ్యం

ఎన్నికల ముందే వేడెక్కిన సమీకరణాలు

గుమ్మడిదల నూతన మున్సిపాలిటీలో 22 వార్డుల రిజర్వేషన్‌పై రాజకీయ పార్టీల దృష్టి

గుమ్మడిదల ,జనవరి 4, ప్రభాతవార్త : నూతనంగా మున్సిపాలిటీగా అవతరించిన గుమ్మడిదల మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికలు రాజకీయంగా ఆసక్తికరంగా మారుతున్నాయి. గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, వీరన్నగూడెం, అన్నారం గ్రామాలను కలుపుకొని ఏర్పాటైన ఈ మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులు ఏర్పాటు చేయగా, తాజాగా వెలువడిన ఓటర్ల గణాంకాలు రిజర్వేషన్ రాజకీయాలను మరింత కీలకంగా మార్చాయి. మున్సిపాలిటీ పరిధిలో మహిళా ఓటర్లు – 11,878 మంది పురుష ఓటర్లు – 11,998 మంది మొత్తం ఓటర్లు – 23,876 మంది ఈ గణాంకాల ఆధారంగా అమలయ్యే రిజర్వేషన్ విధానం రాజకీయ పార్టీల వ్యూహాలను పూర్తిగా ప్రభావితం చేయనుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రిజర్వేషన్ నేపథ్యంలో మారుతున్న రాజకీయ లెక్కలు తెలంగాణ మున్సిపాలిటీ చట్టం ప్రకారం ఎస్సీ ,ఎస్టీ ,బీసీలకు జనాభా ఆధారంగా రిజర్వేషన్ మొత్తం రిజర్వేషన్ 50 మించకూడదు మహిళలకు కనీసం 50 రిజర్వేషన్ రొటేషన్ విధానం తప్పని సరి ఈ నిబంధనలతో గుమ్మడిదల మున్సిపాలిటీలో సగానికి పైగా వార్డులు మహిళలకు లేదా రిజర్వ్ కేటగిరీలకు వెళ్లే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల్లో అంతర్గత చర్చలు జోరుగా సాగుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీ దృష్టికోణం:

గుమ్మడిదల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సామాజిక సమీకరణలు, మహిళా శక్తిపై ఎక్కువగా దృష్టి పెట్టే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఎస్సీ,ఎస్టీ,బిసి జనాభా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి సంప్రదాయ ఓటు బ్యాంక్ ఉందన్న నమ్మకం ఉంది.మహిళలకు 50 రిజర్వేషన్ ఉండటంతో మహిళా నేతలను ముందుకు తెచ్చే వ్యూహం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం .కొత్త మున్సిపాలిటీ కావడంతో స్థానికులకు అవకాశం” నినాదంతో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉంది.ముఖ్యంగా గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు,అన్నారం, పరిధిలో కాంగ్రెస్‌కు అనుకూలంగా రిజర్వేషన్ వస్తే పార్టీకి బలంగా మారుతుందన్న అంచనాలున్నాయి.

బిఆర్ఎస్ పార్టీ వ్యూహం:మాజీ పాలక పార్టీ అయిన బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) గుమ్మడిదల మున్సిపాలిటీని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. గతంలో గ్రామ పంచాయతీల్లో పనిచేసిన నాయకులను మళ్లీ రంగంలోకి దించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.రిజర్వేషన్ రోటేషన్‌లో గతంలో అవకాశం రాని వార్డులపై బిఆర్ఎస్ ప్రత్యేక దృష్టి పెట్టింది.మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, మహిళా కార్యకర్తలను రాజకీయంగా సిద్ధం చేయాలని పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. బొంతపల్లి,వీరన్నగూడెం, అన్నారం ప్రాంతాల్లో బిఆర్ఎస్‌కు సంస్థాగత బలం ఉండటంతో అక్కడ రిజర్వేషన్ ఎలా వస్తుందన్నదానిపై పార్టీ ఆశలు పెట్టుకుంది.

బిజెపీ పార్టీ ప్రయత్నాలు: బిజెపి ఈ మున్సిపాలిటీని విస్తరణ అవకాశంగా చూస్తోంది. ఓపెన్ మహిళా జనరల్ వార్డులపై ప్రత్యేకంగా ఫోకస్ చేస్తోంది.పట్టణ సమస్యలు, అభివృద్ధి, పారిశ్రామిక ప్రాంతాల అంశాలను ముందుకు తెచ్చే వ్యూహం సిద్ధం చేస్తోంది.కొత్త ముఖాలకు అవకాశం ఇవ్వడం ద్వారా యువతను ఆకర్షించాలనే ఆలోచనలో ఉంది. అయితే రిజర్వేషన్ ఎక్కువగా ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు వెళ్తే బిజెపికి సవాలుగా మారుతుందని రాజకీయ వర్గాల అంచనా.



మహిళా రిజర్వేషన్ – కీలక మలుపు:

మొత్తం ఓటర్లలో మహిళల సంఖ్య దాదాపు సమానంగా ఉండటంతో 22 వార్డుల్లో సుమారు 11 వార్డులు మహిళలకు రిజర్వ్ అయ్యే అవకాశం ఉంది.దీంతో మహిళా నాయకత్వం,కుటుంబ రాజకీయాలుస్థానిక మహిళా సంఘాల పాత్ర ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి.

మొత్తంగా గుమ్మడిదల నూతన మున్సిపాలిటీలో 22 వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ సామాజిక న్యాయం, మహిళా ప్రాతినిధ్యం, రాజకీయ వ్యూహాల మేళవింపుగా మారనుంది. అధికారిక రిజర్వేషన్ నోటిఫికేషన్ విడుదలకు ముందే పార్టీల మధ్య సమీకరణలు వేడెక్కడం ఈ ఎన్నికలు ఎంత ప్రాధాన్యమైనవో స్పష్టం చేస్తోంది. అన్ని పార్టీల నాయకులు ముందస్తుగా మీటింగులు సమీకరణాలు ఏర్పాటు చేస్తూ యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్టు మున్సిపాలిటీ ఎన్నికలకు సన్నద్ధమైనట్లు వినికిడి అధికార నాయకులకు ప్రతిపక్ష నాయకులకు మధ్య బీకర పోరు ఉన్నట్టు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి పనికి రేటు.. కావాలనే లేటు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన వారికి పనులు చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఇక ఆ కీలక ఉద్యోగి అయితే రియల్ ఎస్టేట్ వాళ్ల పనులు దగ్గర ఉండి మరీ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నాడనే విమర్శలు వస్తున్నాయి.

రుణం ఉందని రిజిస్ట్రేషన్‌కు డబ్బులు డిమాండ్

కొన్ని రోజుల కిందట ఒక రైతు రిజిస్ట్రేషన్ కోసం రాగా అతని దగ్గర ఎమ్మార్వో పేరుతో ఒకరు డబ్బులు డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ చేయాలనుకునే భూమిపై రుణం ఉందని క్లియర్ అయినట్లు ఆ బ్యాంకు నుంచి సర్టిఫికెట్ తీసుకురావాలని చెప్పారు. అయితే రుణం మొత్తం క్లియర్ చేశానని ఆన్‌లైన్‌లో కూడా చూపించి ఎంత ప్రాధేయపడినప్పటికీ పట్టించుకోలేదు. రిజిస్ట్రేషన్ కావాలంటే అడిగిన డబ్బు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏం చేయాలో తెలియని బాధిత రైతు మండలానికి చెందిన ఓ పార్టీ అధ్యక్షుడికి ఫోన్ చేసి జరిగిన విషయం ఫిర్యాదు చేశాడు. సదరు నాయకుడు వచ్చి ఎమ్మార్వోని ప్రశ్నించగా వెంటనే పని పూర్తి చేశారు. ఈ అంశం కేవలం ఒక ఉదాహరణ మాత్రమేనని, ఇలాంటివి మండల ఆఫీస్‌లో నిత్యం జరుగుతూనే ఉంటాయని పలువురు బాధితులు చెబుతున్నారు. ఏదో ఒక సాకు చెప్పి డబ్బులు డిమాండ్ చేయడం జరుగుతోందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

నా దృష్టికి రాలేదు..వస్తే చర్యలు తీసుకుంటా:

తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి అవకతవకలు జరుగుతున్నట్లు తన దృష్టికి రాలేదని తహసీల్దార్ ఎం.సురేందర్ తెలిపారు. ప్రజలకు తక్షణ సేవలు అందించడమే తమ లక్ష్యమని, ఎటువంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదని ఆయన ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. తన దృష్టికి ఏ సమస్య తీసుకువచ్చినా పరిష్కరించి తక్షణమే స్పందిస్తానని చెప్పారు.

రాష్ట్రపతి నిలయంలో ఉద్యాన్ ఉత్సవ్

(మొదటిపేజీ తరువాయి)

వారి సలహాలు, సూచనలు ఉపయోగపడుతాయని వారు అన్నారు. మేడ్చల్ జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీధర్, సిబ్బంది, మండలాల వ్యవసాయ అధికారులు, ఎఇఒలు కూడ పాల్గొనటం జరిగిందని అన్నారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు సంబంధించి మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచు ఎల మల్లేశ్, నర్సింగ్‌రావుగౌడ్, నరేంద్రప్రసాద్, రాము, పలువురు రైతులు, ఎఇఒలు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్‌కు మున్సిపల్ కాంగ్రెస్ సారధ్యం

(మొదటి పేజీ తరువాయి)

కార్యవర్గంను, నియామక పత్రాన్ని మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ్‌కు, నాయకులకు డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ అందజేశారు. మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులుగా దోసకాయల వెంకటేశ (ఉద్దెమర్రి), ఉపాధ్యక్షులుగా పురెల్లి నర్సారెడ్డి, గుర్రం బస్వారెడ్డి, నర్సింగ్‌రావుగౌడ్, మర్యాల వీరేశంగుప్తా, తడిసిన వీరారెడ్డి, మమ్మద్ జాఫర్, ప్రధాన కార్యదర్శిలుగా వంగ భూపాల్‌రెడ్డి, బండి జగన్నాధం, కమ్మరి బాలకృష్ణ, కామెడి శశిధర్‌రెడ్డి, కార్యదర్శులుగా సుంకు బుచ్చిరెడ్డి, కీసరి నర్సింలు, తునికి వెంకటేశ, ముద్రం పాపిరెడ్డి, స్పోర్ట్స పర్సన్స్‌గా రవీందర్, కోశాధికారిగ బుద్ది సదానందంలు నియమితులయ్యారు. అదే విధంగ కిసాన్‌సెల్ అధ్యక్షులుగా వంగ దామోదర్‌రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా జయాల పాండు, బిసి సెల్ అధ్యక్షులుగా గుండ్లపల్లి శ్రీకాంత్‌గౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షులుగా దాసరి నాగేశ్వర్, ఎస్టీసెల్ అధ్యక్షులుగా కేతావత్ శ్రీకాంత్‌నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మమ్మద్ యూసుఫ్, సేవాదళ్ అధ్యక్షులుగా భానుచందర్‌రెడ్డిలు నియమితులైనట్లు డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మాజీ వైస్‌ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఇర్రి రవీందర్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్‌రావు, నర్సింహ్మా, గోవర్ధన్‌రెడ్డి, కరుణాకర్, దుర్గం ప్రవీణ్‌యాదవ్, గురువయ్య, నల్ల శిల్పాయాదగిరి, వంగ వెంకటరమణారెడ్డి, తూం వేణుగోపాల్, సురేశ్, మధుసూదన్‌రెడ్డి, రవీందర్, జలీల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోడిపాకలో అనుమతులులేని ఫామ్ హౌస్, రిసార్ట్ లు

చోద్యం చూస్తున్న అధికారులు

హత్నూర ,జనవరి 4, ప్రభాతవార్త :

హత్నూర మండలం కుడిపాక గ్రామపంచాయతీ పరిధిలో అనుమతిలేని అక్రమ నిర్మాణాలు ఉన్న ప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు పలువురు ఆరోపిస్తున్నారు హైద రాబాద్ నగరానికి సమీపంలో ఉండటంతో ఈ గ్రామపంచాయతీ పరిధిలోని వ్యవసాయ భూము లను స్థానికేతరులు కొనుగోలు చేసి వాటిలో నిర్మాణాలు చేపడుతున్నారు. ఫామ్ హౌస్‌లు, రిసార్ట్ ల నిర్మాణాలు చేసుకుంటూ తన పని తాము చేసుకుంటున్నప్పటికీ, గ్రామపంచాయతీకి సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడంతో రోజురోజుకు కొత్త రిసార్టులు ఫామ్ హౌస్‌లు వెలుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అయినప్పటికీ గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు .ఈ గ్రామం పరిధిలో భూదాన్ భూములు కూడా ఉండటంతో, వీటిని కూడా కొం దరు కొనుగోలు చేసి వాటిలో అనుమతి లేని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపి స్తున్నారని. ఇది బహిరంగ రహస్యం అయినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువవడంతో అక్రమ నిర్మాణాలు బయటికి రావడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మల్లేశంను వివరణ కోరగా గ్రామపంచాయతీ పరిధిలో చాలా ఫామ్ హౌస్‌లు ఉన్నాయని కానీ కొన్ని మాత్రమే గ్రామపంచాయతీ లో నమోదు అయ్యాయని మిగతావి కాలేదని వాటికి సంబంధించిన వివరాలు తెలుసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం తగిన చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

కందకం రోడు పనులను ప్రారంభం

టిజిఐఐసి చైర్మన్

నడాశివపేట,జనవరి 4 (ప్రభాతవార్త): సదాశివపేట పట్టణంలో కందకం రోడ్డులో సెంటర్ లైటింగ్, డివైడర్, రోడ్డు పనులకు 5 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పనులకు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో 2014 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో 20 కోట్ల రూపాయలతో కందకం రోడ్డు పనులను ప్రారంభించి దాదాపు 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో కందకం రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టకుండా నిలిపి వేసిందని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిలిపివేసిన కందకం రోడ్డు పనులను 5 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఈ విషయాన్ని పట్టణ ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు లబ్ధి చేకూర్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ ప్రభు గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు పట్లూరి నాగరాజ్ గౌడ్,గుండు రవి, లక్ష్మ ప్రసన్న శంకర్ గౌడ్, రాయిపాడు రమేష్, వాజిద్,మాజీ బీసీ కార్పొరేషన డైరెక్టర్ పట్నం సుభాష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్,నాయకులు కోడూరి శరత్, మామిడి రాజు,బిట్ల ప్రేమ్ ,షెజ్జీ, సాబేర్, వసీం దాదా,లడ్డు, లాజర్, మనీ, నితి, నరేష్, విజయ్, భరత్, దిలీప్, తాహెర్, యూనుస్, ఆర్ అండ్ బి అధికారులు ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

వెనుజులపై అమెరికన్ దాడిని ఖండించండి

సిఐటియు జిల్లా కోశాధికారి రాజయ్య

పటాన్ చెరు,జనవరి 4, ప్రభాతవార్త : అమెరికన్ దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా కోశాధికారి కె రాజయ్య అన్నారు. వెనుజు పై అమెరికన్ దాడిని నిరసిస్తూ ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలో శ్రామిక్ భవన్ నుంచి జాతీయ రహదారి వరకు నిరసనర్యాలీ నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వెనిజులపై దాడిని ప్రపంచం మొత్తం ఖండించాలని ఆయన విజ్ఞప్తిచేశారు, ఒక దేశ పై అమెరికా పెత్తనం ఏమిటి అని ప్రశ్నించారు, బెర్రరిస్టుల కంటే భయంకరంగా అమెరికన్ సైన్యం విరుచుకుపడిందన్నారు.ఒక దేశ అధ్యక్షుడు భవనంపై రాత్రిపూట దాడి చేసి, ప్రజల ప్రాణాలు తీసి అధ్యక్షుని అతని భార్యని కిడ్నాప్ చేయడం ఏమిటని, అమెరికాకు ఎవరు హక్కు ఇచ్చారని ప్రశ్నించారు. అమెరికా చేస్తున్న అరాచకాన్ని ప్రపంచదేశాలు తీవ్రంగా ఖండించాలని, అమెరికన్ సామ్రాజవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు, గత అనేక సంవత్సరాల నుంచి వెనుజుల దేశాన్ని స్వాధీనం చేసుకోవాలని, తమ చెప్పు చేతిలో ఉంచుకోవాలని అమెరికా కోరుకున్న దన్నారు.

ప్రపంచంలోనే వెనుజులలో ప్రత్యా మ్నాయ ఆర్థిక విధానాలను అమలు చేస్తున్న దేశ మని, అది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేస్తున్నా రని ఆరోపించారు. వెనిజులలో ఇంధన నిక్షేపాలు గణనీయంగా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ఇంధనంపైన పెత్తనం కోసమే అమెరికన్ దాడి చేసిందని చెప్పారు. ఇప్పటివరకు వెనుజుల

ఇంధన నిక్షేపాల కోసమే దాడి

సిఐటియు ఆధ్వర్యంలో నిరసనర్యాలీ

అసెంబ్లీకి వెళ్లండి లేదా రాజీనామా చేయండి

-కెసిఆర్ ఫాంహౌస్ ఎదుట రెడ్ కార్పెట్‌పై పూలు చల్లి ధర్నా

మర్కుక్, జనవరి 4 (ప్రభాతవార్త):అసెంబ్లీకివెళ్లి గజ్వేల్ ప్రజలసమస్యలపై మాట్లాడకపోతే కెసిఆర్ ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ పార్టిశ్రేణులు ఎర్రవల్లిలోని కెసిఆర్‌ఫాంహౌస్ ఎదుట ఆదివారం రెడ్‌కార్పెట్‌పై పూలుచల్లి ధర్నా చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీకి పోవా, గజ్వేల్ ప్రజలవి ఓట్లు కావా అంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు. అనంతరం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిలు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు ఒక్క రోజు మాత్రమే హాజరై నియోజకవర్గానికి సంబంధించిన కీలకసమస్యలను ప్రస్తావించకుండానే వెళ్లిపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజలు ఇచ్చిన పదవికి న్యాయం చేయకుండా నియోజకవర్గ అభివృద్ధిని విస్మరిస్తున్నారని విమర్శించారు.అసెం బ్లీకి వెళ్లి ప్రజల సమస్యలపై మాట్లాడకపోతే ఎమ్మె ల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్‌కు గజ్వేల్ నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం అందజేయాలని కాంగ్రెస్ శ్రేణులు ఈ ధర్నాను చేపట్టగా కెసిఆర్ బయటకు రాకపోవడంతో సుమారు 40 నిమిషాల పాటు ధర్నా కొనసాగింది. ధర్నా విషయం తెలుసుకున్న గజ్వేల్

అభివృద్ధితోనే ఎన్నికలకు బిజెపి

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండె ప్రసాద్

ఆమనగల్లు, జనవరి4, ప్రభాతవార్త: గత పాలనలో బిజెపి పాలకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి చేసిన పనులతో బిజెపి పార్టీ రానున్న మునిపాలిటీ ఎన్నికల్లో ఆత్మవిశ్వాసంతో పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి సభ్యులు కండె హరిప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సహకారం లేకున్నా ఐదేళ్ల కాలంలో మున్సిపాలిటీలోని 15 వార్డులు ప్రజా భీష్టం మేరకు ఎంతో అభివృద్ధి చేశామని, అదేవిశ్వాసంతో తిరిగి గెలుపు సాధించి మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల దృష్ట్యా ప్రతి కార్యకర్త నేటినుండే అందుకు సంసిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఆది వారం పట్టణంలోని మానసగార్డెన్‌లో మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కండె హరిప్రసాద్

నిర్వహించారు. సమావేశానికి కండె హరిప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అవలంబించవలసిన విషయాలపై చర్చించి పార్టీ శ్రేణులకు అవగాహన పెంపొందించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఆమనగల్లు అభివృద్ధికి చూపిన వివక్షను ప్రజలలోకి తీసుకువెళ్ళాలని తెలిపారు. ప్రభుత్వ సహకారం లేకున్నా ఐదేళ్ల కాలంలో బిజెపి పాలకవర్గం 15 వార్డులలో చేపట్టిన అభివృద్ధిని కూడా ప్రజలకు వివరించి చైతన్యం చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికలను లబ్ధి పొందేందుకు రెండు పార్టీలు కపట ప్రేమలను ప్రదర్శిస్తూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ దక్కించుకునేందుకు ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి నిరంతరం పోరాడుతుందని చెప్పారు. సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు చిక్కాల లక్ష్మణ్, గోరటి నరసింహ, నాయకులు నేనావత్ రాంపాల్ నాయక్, భీమనపల్లి దుర్గయ్య, శ్రీకాంత్ సింగ్, దుడ్డు కృష్ణ యాదవ్, కృష్ణ నాయక్, చెన్నకేశవులు, తల్లోజు విజయకృష్ణ, మొక్తాల వెంకటయ్య, ఎర్రవోలు రాజు, మహేష్, గాజుల మల్లయ్య, దుసకంటి యాదయ్య, రవి రాథోడ్, పద్మ ప్రశాంత్, దేరంగుల రాజశేఖర్, రేవల్లి రాజు, బ్రహ్మం, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిలిటిన్ స్టిక్ పేలి జింక మృతి

ఆమనగల్లు, జనవరి4, ప్రభాతవార్త: (కడ్తాల) అడవిపందుల కొరకు ఏర్పాటు చేసిన జెలిటిన్ స్టిక్ పేలి జింక మృతి చెందిన సంఘటన ఒకటి ఆమనగల్లు ఫారెస్టు ఆఫీసు పరిధిలో ఒకటి చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా కడ్తాల మండలం ముద్విన్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని చరికొండ గ్రామపంచాయతీ బోయినగుట్ట తండా వంకర రాయి అడవుల్లో గుర్తు తెలియని వ్యక్తులు అడవి పందుల కోసం జిలిటిన్ స్టిక్కులు అమర్చారు. అయితే ప్రమాదవశాత్తు జింక తినబోయి ఉంటుం దని సమీప ప్రజలు అనుమానం వ్యక్తపరుస్తు న్నారు. వెంటనే గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం తెలుపడంతో ఫారెస్ట్ సెక్షన్ అధికారి హుస్సేన్ సంఘటన స్థలానికి చేరుకుని ఘటన

చనిపోయిన జింకకు పోస్టుమార్టం నిర్వహిస్తున్న కడ్తాల పశువైద్యాధికారి

ను పరిశీలించారు. జింక మృతదేహాన్ని కడ్తాల పశువైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహిం చారు. కాగా జింక మృతికి కారణమైన వారిని గుర్తించేందుకు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉస్సేన్ తెలిపారు.

ఆన్‌లైన్ గేమ్స్‌పట్ల అప్రమత్తంగా ఉండండి

అమ్మాయిలు తమ వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచాలి

గుటచ్,బ్యాడ్‌టచ్ పై అవగాహన, ఒటిపి

విద్యార్థులతో షీ టిమ్స్ బృందం అవగాహన సదస్సు

మొయినాబాద్, జనవరి 4, ప్రభాతవార్త : మొయినాబాద్ మున్సిపలిటిలోని పెద్దమంగళారంలోని మైనార్టి పాఠశాలలో షీటీమ్ అవగాహనసదస్సు ఏర్పాటుచేశారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎలాంటి జాగ్రతలు పాటించాలో వివరించారు. చేవెళ్లలో షీ టీమ్స్ బృందం తెలంగాణ మైనా రిటీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ ఆండ్ కాలేజీ విద్యార్థులకు టీచర్‌లకు అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. షీ టీమ్స్ ఇంచార్జి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ అమ్మాయిలు తమ వ్యక్తిగత వివరాలు ఎక్కడా కూడ షేర్ చేయకూడదని, ఏదైనా ఎమర్జెన్సీలో డమల్ 100 లేదా 112కి సైబర్ నేరాల గురించి 1930కి సమాచారం ఇవ్వాలని తెలిపారు, బాల్యవివాహాలు లేదా చిన్న పిల్లలకి ఏదైనా ఇబ్బంది వైల్డ్ హెల్ప్‌నంబర్ 1098కి తెలియజేయాలి, ఈవిఈ టెస్టింగ్‌కి సైబాబాద్ వాట్స్‌ఆప్ నంబర్ 8712663673కి సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు తెలియజేశారు. సోషల్ మీడియా ఓటిపి ఫ్రాడ్స్ ఆన్‌లైన్ గేమ్స్‌పట్ల తగు జాగ్రతలు వహించాలన్నారు, ముం

దుగా విద్యార్థులుగా మీరు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని అప్పుడే మనం మనకు మనం రక్షించు కోవచ్చాన్నారు. అంతే కాకుండా చిన్నపిల్లలకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురుంచి క్లుప్తంగా వివరించారు. బ్యాడ్‌టచ్‌లాంటివి ఎవరైనా చేస్తే వెంటనే మీరు మీ తల్లిదండ్రులకు తెలియ జేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల షీ టీమ్ ఇంఛార్జి శ్యామ్ సుందర్, సిబ్బంది జ్యోతి వైద్యనాథ్, తెలంగాణ మైనారిటిస్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ ఆండ్ కాలేజి ప్రిన్సిపల్ రజిని దీప, ఉపాధ్యాయులు విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ఆటల పోటీల పోస్టర్‌ని విడుదల చేస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు

సంక్రాంతి ఆటల పోటీల పోస్టర్ ఆవిష్కరణ

కీసర, జనవరి4, ప్రభాతవార్త: అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూం కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆటల పోటీల పోస్టర్‌ను ఆదివారం మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలు, పెద్దలు ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల అధ్యక్షులు విజయ్‌కుమార్, కార్యదర్శి షేక్, ఉపాధ్యక్షులు పరశురాం, నాయకులు రమణ, నాగరాజు, శ్యాం ప్రసాద్, శ్రావణి, ఉష. నాగమణి, అనిత, లక్ష్మీ, ప్రసన్న, లత, నాగలక్ష్మీ, సమీనా, సహనాజ్ బేగం, టీనా, నిర్మల, రాధిక, పద్మ, భాగ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిస్కారానికి నిరంతరం కృషి

-టియూడబ్ల్యుజే 143 అధ్యక్షులు చంద్రశేఖర్

కొడంగల్, జనవరి 4, ప్రభాతవార్త: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని టియూడబ్ల్యుజే 143 కొడంగల్ నియోజకవర్గ నూతన అధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని కోస్గి పట్టణ శివారులో ఓ ప్రైవేట్ ఫాం హౌస్‌లో కో కన్వీనర్ ప్రహ్లాదచారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీయూడబ్ల్యుజే 143యూనియన్ విస్తృత స్థాయి సమావేశంలో కొడంగల్ తాలూకా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలి పారు. రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ సారథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి ఆశీస్సు లతో సహచర జర్నలిస్టులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారు ప్రధానంగా ఎదురుకుంటున్న అక్రిడేషన్, ఇళ్ళ స్థలాలు, హెల్త్‌కార్డుల సమస్యల సాధనకై నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు కొడంగల్ తాలూకా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకకున్నారు, ఈ సమా వేశంలో యూనియన్ జిల్లా కో కన్వీనర్ ప్రహ్లాద చారి, గౌరవ అధ్యక్షులు మల్లయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి నరసింహ, కోషాధికారి అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షులు పుట్ట అనంతయ్య, కార్యదర్శి అయూబ్, సహాయ కార్యదర్శి భీంశప్ప, టీఈఎంజేయూ నూతన అధ్యక్షులు హన్మంతు, ప్రధాన కార్యదర్శి గోకుల్‌సింగ్, కోషాధికారి వీరు, ఉపాధ్యక్షులు రాజప్ప, కార్యదర్శి అశోక్, సహాయ కార్యదర్శి దాసరి రమేష్, రమేష్‌నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**టిఈఎంజేయూ కొడంగల్ తాలూకా నూతన కార్యవర్గం ఎన్నిక ఃఃః

పిట్టలగూడెంలో చీరలు పంచుతున్న సర్పంచ్ కొమ్ము కృష్ణ

పిట్టలగూడలో మహిళలకు చీరెల పంపిణీ

నందిగామ, జనవరి4, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ లో మహిళలకు పెద్దపీట వేశారని సర్పంచ్ కొమ్ము కృష్ణ స్పష్టం చేశారు. ఆదివారం నందిగామ మండలం పిట్టలగూడెంలో 14 వార్డు సభ్యులు గంగిశెట్టి సరిత మురళి తో కలిసి మహిళలకు ఇందిరమ్మ చీరలు పంచారు. అనంతరం రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సార్ వెంకటేష్ గౌడ్, వార్డ్ సభ్యులు శివగల సురేష్, శివగళ్ల ప్రవీణ్, బొమ్మ గళ్ళ నరసింహులు, కిట్టు, నాయకులు ఎర్రగారి రమేష్, గంగిశెట్టి శ్రీశైలం, గంగిశెట్టి రఘు, మాజీ వార్డ్ మెంబర్ మల్లేష్, డైరెక్టర్ రవి తదితరులు ఉన్నారు.

పల్లెగడ్డ మైసమ్మకు బోనాలు

కుల్కచర్ల,జనవరి4 ,ప్రభాతవార్త: ఆధ్యాత్మికతతోనే మానసిన ప్రశాంతత లభిస్తుందని సర్పంచ్ శాంతి తులసిరామ్ నాయక్ అన్నారు. ఎన్నికల సమయంలో సర్పంచ్‌గా గెలుపొందితే బోనాలతో పూజలు చేస్తానని హామీ ఇచ్చారు.పటేల్‌చెరువు తాండ సర్పంచ్‌గా విజయం సాధించంతో ఆదివారం పటేల్‌చెరువు తాండ పరిధిలో ఉన్న తాండల వాసులతో పల్లెగడ్డ మైసమ్మ తల్లికి బోనాలతో పూజలు నిర్వహించారు. అనంతం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పూజలో పాల్గొన్న నాయకులకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి తులసిరామ్ నాయక్ మాట్లాడుతూ..పల్లెగడ్డ మైసమ్మ తల్లి దీవెనలు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

పల్లెగడ్డ మైసమ్మకు బోనాలు పూజలు చేస్తున్న సర్పంచ్

సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం

పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్

కొత్తూరు, జనవరి 4, ప్రభాతవార్త: ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్లలో ఆదివారం కొత్తూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంఘం అధ్యక్షునిగా కొత్తూరు మండలం సర్పంచ్ల సంఘ అధ్యక్షునిగా పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొత్తూరు మండలం సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన మండలంలోని సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి గ్రామస్తునికి చేరవేయడంలో సర్పంచులందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని సమస్యలను ఐక్యంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సర్పంచ్ల మధ్య ఐక్యత, పరస్పర సహకారంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

మూగజీవాలకు నట్టల నివారణ మాత్రలు వేసిన సర్పంచ్

వెంకమ్మగూడలో నట్టల మాత్రలు వేస్తున్న సర్పంచ్ అశోక్

నందిగామ, జనవరి4, ప్రభాతవార్త : నందిగామ మండలం వెంకమ్మగూడలో శనివారం సర్పంచ్ గొర్లపల్లి అశోక్ మూగజీవాలకు నట్టల నివారణ మాత్రలు వేశారు.గొర్రెలు, మేకల ఆరోగ్యవంతమైన ఎదుగుదల కోసం పెంపకందారులు విధిగా నట్టల మందులను వేయించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదగిరి, వార్డు సభ్యులు గుండాల శ్రీను, స్వప్న విజయ్, సునీత రాజు, మనిల్లా రవి, జగన్ , వెటర్నరీ కాంపౌండర్ గ్రామ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమెల్సీకి సన్మానం

నందిగామ, జనవరి4, ప్రభాతవార్త : నందిగామ మండల కారోబార్లు ఆదివారం



ఎమ్మెల్సీని సన్మానించి స్వాగతించిన నందిగామ మండల కారోబార్లు

ఉమ్మడిమహబూబ్ నగర్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డిని సన్మానించారు. కారోబార్లు జీత భత్యాలపై,వారి సమస్యలపై శాసన మండలిలో ఎమ్మెల్సీ తన గళం వినిపించినందుకు నందిగామ మండలం కారోబార్లు సంఘం అధ్యక్షుడు జెటావత్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ స్వగ్రామమైన మొదళ్ళగూడలో కలసి శాలువ వేసి సన్మానించారు.గ్రామాలలో తమ సేవలను గుర్తించినందుకు ఎమ్మెల్సీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో మండలం లోని ఆయా గ్రామాల కారోబార్లు ఉన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

కుర్వగూడలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ బంగరంపల్లి వనితవెంకటేష్

షాబాద్, జనవరి4, ప్రభాతవార్త : రక్తదానం ప్రాణదానంతో సమానమని మాజీ ఎంపీటీసీ బంగరంపల్లి వనితవెంకటేష్ అన్నారు. శనివారం ఆమె పుట్టినరోజును పురస్కరించుకొని మండల పరిధిలోని కుర్వగూడలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సం చర్భంగా ఆమె మాట్లాడుతూ.. రక్తదానం చేసిన వారు ప్రాణదాతలుగా నిలుస్తారని అన్నారు. అత్యవసర సమయంలో రక్తం ఆం చక ఎంతో మంది మృతిచెందుతున్నారని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒక సారి రక్తదానం చేయాలన్నారు. ఈ శిబిరంలో 23 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు చెప్పారు.

రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతీ ఇఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింహులు, గ్రామస్తులు దాదె హరీష్, శివకుమార్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి స్వామివివేకానంద జయంతి ఉత్సవాలు

-విద్యార్థులకు, యువతకు పోటీల నిర్వహణ

ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో ఈనెల 5 నుంచి 11 వరకు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఉత్సవ సమితి తెలిపింది. స్వామివివేకానంద 164వ జయంతి ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు, యువజన సంఘాల సభ్యులకు పలు రకాల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురుకుల్ మైదానంలో సోమవారం ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని ఆసక్తి కల్గిన వారు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, వ్యాసరచన పోటీలు, మహిళలకు మెగారంగోళీ, యువజన సంఘాల సభ్యులు, కళాశాల విద్యార్థులకు క్రికెట్, బాలీబాల్, క్యారమ్స్ పోటీలు నిర్వహిస్తామని స్వామివివేకానంద జయంతి ఉత్సవ సమితి సభ్యులు చెప్పారు.

నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే

వారి సేవలు వెలకట్టలేనివి : బిఎస్ఆర్

యాలాల, జనవరి 4, ప్రభాతవార్త : నవ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులే కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే సోదరుడు, ఆర్‌బీవోఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి కొనియాడారు. రేపటి పౌరులను తీర్చిదిద్దుతూ వారికి బంగారుబాట వేస్తున్నారని అన్నారు. అలాంటి ఉపాధ్యాయులకు గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. తాండూరు నియోజకవర్గ స్థాయి ఉపాధ్యాయుల సమక్షంలో పీఆర్టీయు-2026 క్యాలెండరును బీఎస్ఆర్ ఆవిష్కరించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం విద్యావ్యవస్థకు ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చకచకా చేపట్టిన ఘనత ఆయనకే దక్కిందని చెప్పారు. గతంలో ఎన్నడూ టీచర్ల సమస్యలపై కాలయాపన చేశారని అన్నారు. టీచర్ల సమస్యలు తెలిసిన సీఎం రేవంత్ ప్రాధాన్యత అంశంగా గుర్తించి పరిష్కరించారని తెలిపారు. గత పాలకులు ఖజానా ఖాళీ చేసి ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు నెలనెలా సక్రమంగా వేతనాలు ఇవ్వలేని పరిస్థితి నుంచి సీఎం గట్టెక్కించారని కొనియాడారు. రెండేళ్లుగా ప్రతినెలా ఒకటి, రెండో తారీఖుల్లోనే వేతనాలు జమ చేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులకు ఏ విధమైన గౌరవం ఇవ్వాలనే విషయంలో కాంగ్రెస్ పాలకులకు తెలుసునని చెప్పారు. తాండూరు నియోజక వర్గంలో టీచర్ల సమస్యలపై అర్ధరాత్రి తమ తలుపు తట్టినా స్పందిస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రతినిత్యం ప్రజాసమస్యల పరిష్కారం దిశగా ఆలోచిస్తున్నారని తెలిపారు. టీచర్ల సమస్యల పరిష్కారానికి ముందుంటామని చెప్పారు. రెండేళ్లుగా టీచర్లపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవనే విషయం గుర్తించాలన్నారు. భవిష్యత్‌లో కూడా టీచర్లు జోలికి ఎవరూ వెళ్లరని హామీ ఇచ్చారు. పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యను అభ్యసిస్తున్నారని గుర్తు చేశారు. వారికి మరింత మెరుగైన విద్యను అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లలో వసతులు కల్పించారని తెలిపారు. పీఆర్‌టీయు సంఘం నాయకులు సహచర ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ముందుంటారని శ్రీనివాస్‌రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నేతలు, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.



క్యాలెండరు ఆవిష్కరించిన శ్రీనివాస్‌రెడ్డి

గ్రామాభివృద్ధికి కృషిచేస్తా

సర్పంచ్ సిద్ధన్నగారి యాదవరెడ్డి

పూడూరు, జనవరి 4, ప్రభాతవార్త : అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషిచేస్తానని సర్పంచ్ సిద్ధన్నగారి యాదవరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి గేట్ సమీపంలోఉన్న వ్యవసాయక్షేత్రంలో అంగడిచిట్టంపల్లి గ్రామ ఉద్యోగుల ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ నూతనపాలకవర్గం గ్రామానికి చెందిన ఉద్యోగులతోపాటు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పనిచేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులను శాలవా,పూలమాలలతో సన్మానించి మెమెంటోలను అందజేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటు చేసేందకు కృషిచేస్తానని వివరించారు.గ్రామ యువత ఆడుకునేందకు వాలీబాల్ గ్రౌండ్‌ను చదును చేయిస్తానని తెలిపారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం హైద్రాబాద్‌వారు గ్రామాన్ని దత్తత తీసుకున్నారని,వారి సూచనలమేరకు పంటలను సాగుబడి చేస్తే వ్యవసాయరంగం అభివృద్ధిచెందే అవకాశం ఉందన్నారు .ఎంపిడిఓ సత్యయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధికోసం ప్రభుత్వ నిధులతోపాటు పరిసరాల్లో ఉన్నవనరులను ఉపయోగించుకునే విధానాన్ని గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి

పూడూరు మండల అంగడిచిట్టంపల్లిలో ఉద్యోగులను సన్మానిస్తున్న సర్పంచ్ యాదవరెడ్డి,ఎంపిడిఓ సత్యయ్య తదితరులు

వివరించారు. ఈ కార్యక్రమంలో శతావధాని అంజయ్య,విశ్రాంత ప్రిన్సిపాల్ మల్లారెడ్డి,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుగ్గారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు మనోహర్‌రావు గిరిధర్‌రెడ్డి, రాజలింగం, లక్ష్మినారాయణ, సాదిక్, ప్రధానోపాధ్యాయులు నరేందర్,ఉపాధ్యాయులు ఎం నర్సింలు, రాంచెంద్రయ్య ,బాల కిష్టయ్య,రాజు,బర్ల రాములు,కిష్టయ్య,పంచాయతీ కార్యదర్శి మల్లేశంగౌడ్,నాగయ్య,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,నాయకులు నవాజ్‌రెడ్డి,విఠలయ్య,తదితరులు పాల్గొన్నారు.

నీలిమ వైద్య సేవలు అభినందనీయం

మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్

ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త: నీలిమ ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ బ్రూక్‌బాండ్ కార్మిక సంఘం ఆవరణలో ఆదివారం నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ శిభిరాన్ని సందర్శించి రోగులతో మాట్లాడారు. జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు నీలిమ ఆసుపత్రిలో ఉచిత వైద్య చికిత్స సేవలు అందించడం హర్షదాయకమన్నారు. ఈసందర్భంగా వైద్యులు, సిబ్బంది 592 మందికి సాధారణ పరీక్షలు చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. శిభిరం నిర్వహణకు సంబంధించి మూడు రోజుల ముందు నుంచి ప్రచారం చేయడంతో మంచి స్పందన వచ్చిందని, ఉదయం నుంచే వైద్య పరీక్షల కోసం బారులు తీరారు. శిభిరంలో పేర్లు నమోదు చేసుకున్న వారికి 50 శాతం రాయితీపై ఆరోగ్య కార్డులను అందజేశారు. నీలిమ ఆసుపత్రిలో నీలిమ 9 పేరుతో గర్భిణీలకు

వైద్య శిబిరంలో రాయితీ ఆరోగ్య కార్డులను అందజేస్తున్న నీలిమ వైద్య సిబ్బంది

ఉచిత సేవలు అందిస్తారని, 50 శాతం రాయితీ కార్డులను వినియోగించుకొని నీలిమ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో నీలిమ ఆసుపత్రి ఏఓ నాగేశ్, క్యాంపు ఇంచార్జ్ ఎడ్ల భరత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, మాజీ కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్, నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలి

రంగారెడ్డి అర్బన్, జనవరి 4,ప్రభాతవార్త :వైద్య ఆరోగ్యం శాఖ లో ఉద్యోగులు ఎదుకుంటున్న సమస్యలను పరిష్కారించాలని కోరుతు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు , తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ వన్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి సాయిరెడ్డి ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సాయి రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆశా కార్యకర్తల సమస్యలను జితేంద్ర దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆరోగ్యశాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషిచేస్తానని తెలిపారు. యూనియన్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, సంఘం నాయకులు శ్రీనివాసులు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి.టి. మల్లయ్య పాల్గొన్నారు.

చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తా

మాజీ జెడ్పిటిసి మర్వల్లి మాలతి కృష్ణారెడ్డి

చేవెళ్ల, జనవరి 4, ప్రభాతవార్త : చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాజీ జెడ్పిటిసి మర్వల్లి మాలతి కృష్ణారెడ్డి అన్నారు ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని రచ్చబండ వెనకాల తన సొంత నిధులు 22 లక్షల రూపాయలతో మినీ హాల్ కు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మినీ హాల్ మహిళలు వేద పారాయణం, విజయదశమి సందర్భంలో భజన, దుర్గామాత మాల ధరించిన భక్తులకు, ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చేవెళ్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో చేవెళ్ల మున్సిపల్ పరిధిలో అండర్ డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మాణం గావించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జె.

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మాలతి కృష్ణారెడ్డి

లక్ష్మారెడ్డి, నాయకులు అనంతరెడ్డి, నరసింహారెడ్డి, బేగరి వెంకటేష్, చాకలి కృష్ణ, కె. మల్లారెడ్డి దేవర వెంకటరెడ్డి, తలారి యాదయ్య, పొట్ట దయాకర్, దండు సత్యం తదితరులున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

యాలాల, జనవరి 4, ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలైన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఇది. యాలాల మండలం గిరిజాపూర్ గ్రామానికి చెందిన సురేష్ (30) శనివారం ఉదయం చెన్నారం సమీపంలో బైక్‌పై వెళుతుండగా ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొట్టింది.

తీవ్రంగా గాయపడిన సురేష్ హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న నాయకులు

ఆర్కపల్లిలో ఉచిత వైద్య శిబిరం

గ్రామస్తులకు మెరుగైన వైద్య సేవలు

మాడ్గుల, జనవరి 4,ప్రభాత వార్త: మండలంలోని ఆర్కపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మల్టీ హాస్పిటల్ వారి సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని గ్రామస్తులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, షుగర్, జ్వరాలు, క్యాన్సర్ సంబంధిత వ్యాధులు తదితర సమస్యలకు పరీక్షలు చేసి తగిన వైద్య సూచనలు అందించారు. అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.గ్రామంలోని మహిళలు, వృద్ధులు, పిల్లలు పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందారు. దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స పొందలేని పేద కుటుంబాలకు ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడిందని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ సమితి ప్రతినిధులు దండు నరేష్ మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కీలకమని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం లోగ్రామ పంచాయితీ రాజ్ కార్యదర్శి భానుశ్రీ,ఆర్కపల్లి గ్రామ సర్పంచ్ కల్లు భాగ్య లక్ష్మి , బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్ గౌడ్,వార్డు సభ్యులు మొక్కరోజు లక్ష్మాజాచారి,బిజెపి ,సిర్స వాడ శ్రీనివాస్,ఆదిమల్ల గిరి,ఏర్పుల శివలింగం,యాచారపు రాములు,యాచారపు శంకర్, ఆకుతోటజగన్,దండు కర్ణకర్,దండు రవిందర్,సిర్స వాడ వెంకటయ్య,కాగుల విష్ణుయాదవ్,తోలు ప్రసాద్,జమలాపురం రాంకిషన్,తోలు తిరుపతయ్య, చైర్మేన్ బిక్కయ్య తదితరులు పాల్గొన్నారు .



చేవెళ్లలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలి

-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పిలుపు

చేవెళ్ల, జనవరి 4, ప్రభాతవార్త: రానున్న చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని బృందావన్ కాలనీలోని గుడిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి కార్యాలయంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు గ్రామ స్థాయిలో కష్టపడాలన్నారు. చేవెళ్లలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు.నాయకులు మారినంత మాత్రన పార్టీకి ఏలాంటి నష్టం లేదని, కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలన్నారు. చేవెళ్ల మున్సిపల్‌లోని 18 వార్డులల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు పోటి చేసి గెలిపించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య పార్టీనంత మాత్రన పార్టీకి ఎం నష్టం లేదన్నారు.బిఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రేస్ పార్టీలో చేరిన ఏమ్మెల్యే కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నానో చేప్పుకోలేని దౌర్‌భాగ్యస్థితిలో ఉన్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడిగే పరిస్థితిలో లేదన్నారు. చేవెళ్ళను అభివృద్ధి చేస్తానని పార్టీ మారిన ఏమ్మెల్యే కాలే యాదయ్య ఎం అభివృద్ధి చేసిడో చెప్పాలన్నారు. రెండు సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి దేశమోళ్ల అంజనేయులు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల క్రిష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రబాకర్, మాజీ వైస్ ఎంపిపి శివప్రసాద్,మాజీ సర్పంచ్‌లు ఎన్ను జంగారెడ్డి, శివారెడ్డి,నాయకులు మాదవరెడ్డి, బెగరి నర్సింలు, దండు సత్యనారాయణ,కోజ్జెంకి దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

శంకర్ పల్లి మున్సిపాలిటీపై మరోమారు గులాబీ జెండా ఎగురవేద్దాం

పట్లోళ్ల కార్తీక్ రెడ్డి..

శంకర్‌పల్లి, జనవరి 4, ప్రభాతవార్త : బలమైన నాయకత్వం, క్యాడర్, ప్రజా బలం ఉన్న శంకర్ పల్లి మున్సిపాలిటీలో రానున్న మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని రాజేంద్ర నగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పెట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు.శంకర్ పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం వైభవ్ కన్వేషన్ లో జరిగింది.మాజీ సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాల అమలు చేయలేదన్నారు. మున్సిపాలిటీలలో అనేక సమస్యలు నెలకొన్నాయని,వాటి పరిష్కారంలో ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపటం లేదన్నారు. శంకర్ పల్లి మునిసిపల్ పరిధిలో రోడ్లు అద్వానంగా తయారు అయ్యయన్నారు. రానున్న ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ గెలుపే ద్వేయ్యంగా ముందుకు సాగాలన్నారు. వార్డుల వారిగా పార్టీనీ బలోపేతం చేయాలనీ సూచించారు. త్వరలో మునిసిపల్ పరిధిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కే నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గండి చెర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గోవర్ధన్ రెడ్డి, నర్సిములు, మాజీ మార్కెట్ చైర్మన్ మాణిక్ రెడ్డి,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బిసోల్లా శ్రీధర్, , సర్పంచ్ ప్రభు గౌడ్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పార్థి బాల కృష్ణ, ప్రసాద్, శ్రీనివాస్, మల్లారెడ్డి, రవి మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ ఏజాస్,వేణుగోపాల్ రెడ్డి,పోచయ్య,సాయి కిరణ్ రెడ్డి, శంకర్,జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎబివిపి మహాసభల్లో చేవెళ్ల నాయకులు

చేవెళ్ల, జనవరి 4, ప్రభాతవార్త : ఆఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 44 వ రాష్ట్ర మహాసభలో పాల్గొన్న ఏబీవీపీ కార్యకర్తలు, పూర్వ ఏబీవీపీ